**గౌరవ న్యాయమూర్తి శ్రీ కె. సురేందర్**

**క్రి మినల్ అప్పీల్ నెం. 140/2022**

**తీర్పు:-**

1. భారతీయ శిక్షాస్మృతి (ఐపీసీ) సెక్షన్లు 366,506,496,376 (2) (n) మరియు లైంగిక నేరాల నుండి బాలల రక్షణ చట్టము, 2012 సెక్షన్ 6 (క్లుప్తంగా 'పోస్కో' చట్టము) కింద నేరాలు రుజువైనందున అప్పీలుదారుని దోషిగా నిర్ధారించడంతో ఈ అప్పీలు దాఖలైంది.

2. క్లుప్తంగా, ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం 10-2-2014 తేదీన పి.డబ్ల్యూ.1 కాలేజీకి వెళ్ళిన తర్వాత ఆమె తప్పిపోయినట్లుగా తండ్రి పి.డబ్ల్యూ.2 గుర్తించి 15-02-2014 తేదీన పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు, ఎగ్జిబిట్.పి.1 దాఖలు చేశాడు.బంధువులు మరియు స్నేహితులను విచారించిన తర్వాత తన కుమార్తె కనిపించకపోవడానికి అప్పీలుదారు కారణంగా పేర్కొంటూ పి.డబ్ల్యూ.2 అతన్ని అనుమానించాడు. అయితే 'యువతి కనిపించుటలేదు' అంటూ ఫిర్యాదు నమోదు కావడంతోపాటు 25-2-2014 తేదీన అప్పీలుదారు మరియు పి.డబ్ల్యూ.1 కలిసి వెళ్ళడం చూసిన శివకుమార్ (పి.డబ్ల్యూ.3) వాంగ్మూలలన్నీ నమోదు చేసి పోలీసులు చట్టంలోని సెక్షన్ను భారతీయ శిక్షా

స్మృతి 366-ఎ గా మార్చారు.2-3-2014 తేదీన బాధిత యువతి, ప.డబ్ల్యూ.1 మరియు అప్పీలుదారు పోలీసు స్టేషన్ కు వెళ్లారు. అక్కడ పి.డబ్ల్యూ.1 సాక్ష్యం నమోదు చేయబడింది. ఆ తర్వాత పోలీసులు పి.డబ్ల్యూ.1 పుట్టిన తేదీకి సంబంధించిన ధృవీకరణ పత్రాన్ని సంపాదించారు మరియు ఆమె వాఙ్మూలం ఆధారంగా, చట్టంలోని సెక్షన్ను మార్చడంతో పాటు భారతీయ శిక్షా స్మృతి 376 మరియు 506 సెక్షన్లు చేర్చారు.దర్యాప్తు పూర్తయిన తరువాత, పిడబ్ల్యు 1 మైనారిటీ వయసు గలదని తెలుసుకున్న పోలీసులు, భారతీయ శిక్షాస్మృతి సెక్షన్ 363,366ఎ, 376 (2) (ఎన్), 506,496 మరియు పోక్సో చట్టము సెక్షన్ 6 తో పాటు సెక్షన్ 5 (1 ) కింద నేరాలపై అభియోగపత్రం (చార్జిషీట్) ఆరోపణ చేశారు.

3. సదరు నేరాలకు అప్పీలుదారుపై అభియోగాలు నమోదయ్యాయి మరియు విచారణ ముగిసిన తర్వాత వివేకవంతులైన సెషన్స్ జడ్జి పోక్సో చట్టం సెక్షన్ 6 కింద నేరాలు రుజువైనందున అప్పీ లుదారుని దోషిగా నిర్ధారించి 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్షను, భారతీయ శిక్షాస్మృతి 366 సెక్షన్ నేరం రుజువైనందున 10సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, భారతీయ శిక్షాస్మృతి 506 సెక్షన్ నేరం రుజువైనందున 7 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష అనుభవించాలని పేర్కొంటూ అన్నీ శిక్షలను ఏక కాలంలో అమలు జరపాలని ఆదేశించారు.

4. అప్పీలుదారు తరపున విద్యావంతుడైన న్యాయవాది వాదనలను వినిపిస్తూ నిజానికి నేరం జరిగిననాటికి పి.డబ్ల్యూ1 బాలిక కాదు, యుక్త వయస్కురాలని, ఆమె తన ఇష్ట ప్రకారమే అప్పీలుదారుని అనుసరించినట్లుగా సాక్ష్యాన్నిబట్టి తెలుస్తోందని అన్నారు.ఆమె తన ఇష్టానుసారమే అప్పీలుదారుతో వెళ్ళినపుడు అప్పీలుదారు బలవంతం చేశారన్న ప్రశ్న ఉదయించదు, ఇంకా చెప్పాలంటే ప్రాసిక్యూషన్ వారు పి.డబ్ల్యూ.1 వయసు 18 సంవత్సరాలన్న తమ వాదన నిరూపించే నిమిత్తం ఎగ్జిబిట్లు పి.3 మరియు పి .4 దాఖలు చేశారని, అయితే ఆ రెండు కృత్రిమ కల్పనతో కూడుకున్నవి కావడంతో పి.డబ్ల్యూ.1 18 సంవత్సరాలకన్నా తక్కువ వయసు గలదని నిర్ధారించడానికి అవి నమ్మదగినవి కావని నివేదించారు.

5. ఆయన అశ్వనీకుమార్ సక్సేనా వర్సస్ స్టేట్ ఆఫ్ మధ్యప్రదేశ్ (2010 యస్ సి సి ***ఆన్ లైన్ యంపి 497) కేసులో మధ్య ప్రదేశ్ ఉన్నత*** న్యాయస్థానం వెలువరించిన తీర్పును ప్రస్తావిస్తూ తీర్పులోని 7వ పేరాను కోర్టు దృష్టికి తెచ్చారు. అది ఈ కింది విధంగా ఉంది:

"7. బిరద్ మాల్ *సింఘ్వి వర్సెస్ ఆనంద్ పురోహిత్, 1988 సప్లిమెంటరీ యస్ సి*

సి 604 ప్రకారం అభ్యర్థి వయసు నిరూపించడానికి విద్యార్థుల రిజిస్టర్ మరియు సెకండరీ స్కూలు ఎగ్జామినషన్ రికార్డుల్లో నమోదు చేయబడిన వివరాలకు సాక్ష్యపు విలువ ఉండదు, అభ్యర్థి తెలిపిన విధంగా స్కూలు రికార్డులో పుట్టిన తేదీ నమోదైనట్లుగా సాక్ష్యం లేనపుడు.ప్రవేశ దరఖాస్తులో లేదా విద్యార్థుల రిజిస్టర్లో ఉన్న నమోదుని తల్లిదండ్రులు లేదా సంబంధిత అభ్యర్థి  పుట్టిన తేదీ గురించి ప్రత్యేక పరిచయం ఉన్న వ్యక్తి ఇచ్చిన సమాచారం ఆధారంగా చూపించడం తప్పనిసరి. ప్రస్తుత కేసులో తల్లిదండ్రులను పరీక్షించినప్పటికీ, పుట్టిన తేదీకి సంబంధించి వారు ఎలాంటి ఆధారం వాంగ్మూలంలో తెలుపలేదు మరియు అసలు ప్రవేశ దరఖాస్తు సమర్పించలేదు, కాబట్టి వివేకవంతులైన సీజెఎం పిటిషనర్  మైనర్ కాదని సరైన నిర్ధారణకు వచ్చారని సర్వోన్నత న్యాయస్థానం వెల్లడించింది."

6. శబరి వర్సస్  ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీసు మరియు ఇతరులు (2019(3) ఎమ్ **ఎల్ జె ( క్రిమినల్ ) 110) కేసులో మద్రాసు ఉన్నత న్యాయస్థానం వెలువరించిన**

---

[1] 2010 ఎస్సీసీ ఆన్ లైన్ ఎంపీ 497

తీర్పును కూడా న్యాయవాది ప్రస్తావించారు. ఆ కేసులో వాస్తవ పరిస్థితుల దృష్ట్యా బాధితురాలు స్వయానా ప్రాసిక్యూషన్కు ప్రతికూల సాక్షిగా మారడంతో న్యాయస్థానం అపహరణ మరియు లైంగిక దాడి చేసిన అభియోగాలనుండి అప్పీలుదారుని విముక్తి గావించిది.

7. ఇంకా, అప్పీలుదారు తరపు విద్యావంతుడైన న్యాయవాది అశ్వనీకుమార్ సక్సేనా వర్సెస్ స్తే ఆఫ్ మధ్యప్రదేశ్ (2012) 9 ***సుప్రీం కోర్ట్ కేసెస్ 750) కేసులో గౌరవనీయ సర్వోన్నత న్యాయస్థానం వెలువరించిన*** తీర్పును ప్రస్తావిస్తూ బాధితురాలి కచ్చితమైన వయసు తెలుసుకోవడానికి దర్యాప్తు నిర్వహించాలని మరియు పి. డబ్ల్యూ.1 వయసును నిర్ధారించడానికి ట్రయల్ కోర్టు కల్పనతో కూడి వున్న ఎగ్జిబిట్స్.పి.3 మరియు పి. 4 పైన ఆధారపడింది తప్ప మరేతర ప్రయత్నం చేయలేదని ఈ న్యాయస్థానానికి నచ్చచెప్పే ప్రయత్నం చేశారు.

---

[2] 2019 (3) ఎంఎల్ జె (క్రిమినల్) 110

[3] (2012) 9 సుప్రీంకోర్టు కేసులు 750

8. మరోవైపు, విద్యావంతుడైన పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదనలను వినిపిస్తూ ట్రయల్ కోర్టు నిర్ణయాలు పి.డబ్ల్యూ.1 వాఙ్మూలంపైన ఆధారపడి ఉన్నాయని మరియు ఆమె వాఙ్మూలం పైన ఆధారపడి ఉన్నాయని మరియు ఆమె వాఙ్మూలం పోలీసుల దర్యాప్తు ద్వారా ధృవీకరించబడింది. ఇంకా, మైనర్ సమ్మతి ఉందా అన్న ప్రశ్న ఉత్పన్నమవదు మరియు మైనర్ సమ్మతి తెలియజేసినట్లుగా భావించినప్పటికి, అది చట్ట ప్రకారం సమ్మతి కానేరదు, ఆ కారణంగా , దోష నిర్ధారణ సమ్మతించదగినదే.

9. పి.డబ్ల్యూ.1 సాక్ష్యాన్ని గనక పరిశీలించినట్లయితే , బాధిత బాలిక 10-2-2014 తేదీన కాలేజీకి వెళ్తుండగా అప్పీలుదారు ఆమెను అనుసరించాడని, తనతో మోటార్ సైకిలు పై వర్ధన్నపేటకు వెళదాం రమ్మనమన్నాడని, పి.డబ్ల్యూ.1 వ్యతిరేకించినప్పటికి, అప్పీలుదారు బలవంతపెట్టాడని మరియు తీవ్రపరిణామాలుంటాయని బెదిరించాడని పి.డబ్ల్యూ.1 తన వాంగ్మూలంలో పేర్కొంది.ఆ భయంతో పి.డబ్ల్యూ.1 తన నిందితుడితో అతని మోటార్ సైకిలుపై తొర్రూరుకు వెళ్ళి అక్కడ బస్టాండు లో ఆర్టీసీ బస్సులో విజయవాడకు బయలుదేరారు. విజయవాడకు వెళ్తుండగా, వాళ్ళిద్దరూ ఇబ్రహీంపట్నంలో దిగి అతని స్నేహితుడిని కలిశారు. అక్కడనుండి కొండపల్లి గ్రామంలోని ఓ దేవాలయంలో ఆగారని, అక్కడ అప్పీలుదారు 12-02-2014 తేదీన

'తాళి' కట్టాడని వాంగ్మూలంలో పేర్కొంది.ఆ తర్వాత వాళ్ళిద్దరూ ఓ గది అద్దెకు తీసుకుని 20 రోజుల పాటు ఆ గదిలో ఉన్నారు మరియు ఆ సమయంలో అప్పీలుదారుడు పిడబ్ల్యు1పై అత్యాచారం చేశాడు.

ఆ విషయం తెలిసి ఆమె తండ్రి పి.డబ్ల్యూ.2 అప్పీలుదారుపైన పోలీసు స్టేషన్లో ఫిర్యాదు దాఖలు చేశాడు. ఆమె తన తండ్రిని పిలవడంతో ఆయన వచ్చి పి.డబ్ల్యూ.1ను రాయపర్తి పోలీసు స్టేషన్ కు తీసుకువెళ్లాడు. అక్కడ పి.డబ్ల్యూ.1 వాఙ్మూలం నమోదు చేయబడింది.ఆ వాఙ్మూలం ఆధారంగా, చట్టంలోని సెక్షన్ను మార్చారు మరియు ఆ విధంగా భారతీయ శిక్షాస్మృతి సెక్షన్లు 363,366-ఎ ,376(2)(ఎన్) మరియు 496,506 మరియు పోక్సో చట్టం,2012, 5(1) రెడ్ విత్ సెక్షన్ 6 కింద నేరాలకుగాను అబియోగ పత్రం దాఖలు చేశారు.విచారణ పూర్తయిన తర్వాత, అప్పీలుదారు పైన పేర్కొన్న విధంగా దోషిగా నిర్ధారించబడ్డాడు.

10. పిడబ్ల్యు-1ను ఎదురు పరీక్ష (క్రాస్ ఎగ్జామినేషన్) చేసే సమయంలో, నిందితుడు అనుసరిస్తున్నట్లుగాగాని లేదా అతను తనను ప్రేమిస్తున్నట్లుగానూ, పెళ్లి చేసుకుందామనుకుంటున్నట్లు గాను ఆమె తన తల్లిదండ్రులకు తెలియజేయలేదని ఆమె అంగీకరించింది.ఇంకా, ఫిర్యాదుకు రెండు సంవత్సరాల ముందునుంచి తనకు నిందితుడితో పరిచయం ఉందని తెలిపింది. అంతేకాకుండా తను అప్పీలుదారుతో

మోటార్ సైకిలుపై వెళ్తున్నపుడుగాని లేదా జఫర్ గఢ్ నుండి తొర్రూరుకు వెళ్తున్నపుడు గాని ఆమె సహాయంకోసం కేకలు వేయలేదని ఆమె అంగీకరించింది. వాళ్ళు వర్ధన్నపేట, రాయపర్తి మార్గంలో వెళ్తుండగా దారిలో పోలీసు స్టేషన్లను కూడా ఆమె చూసింది.

ఇబ్రహీంపట్నంలో పోలీసు స్టేషన్ మరియు సరిహద్దు చౌక్ (ఔట్ పోస్ట్ ) ఉన్నట్లుగా ఆమె అంగీకరించింది.అయితే, అప్పీలుదారు ఏ విధమైన బలవంతానికైనా పాల్పడు తున్నట్లుగా ఆమె పోలీసులకుగాని లేదా బస్టాండులోని ప్రయాణికులకు గాని తెలియ పరచే ప్రయత్నం చేయలేదు.ఇంకా, ప్రశ్నించినపుడు, అప్పీలుదారు అద్దెకు తీసుకున్న గదిలో తాము దాదాపుగా 20 రోజులు ఉన్నామని మరియు బయటినుండి ఆహారం తెప్పించుకునేవారమని పి.డబ్ల్యూ.1 చెప్పింది.అప్పీలుదారుతో తనకు పరిచయమున్న రెండు సంవత్సరాలుగా, అప్పీలుదారుకు సూచనలు తెలపడానికి తను తన సోదరి మరియు తండ్రి మొబైల్ను ఉపయోగించినట్లుగాకూడా పి.డబ్ల్యూ.1 అంగీకరించింది.తన కులం మరియు నిందితుని కులం వేరు కావడంతో అప్పీలుదారుతో వైవాహిక జీవితం గడపడంలో తనకు ఆసక్తి లేదని పి.డబ్ల్యూ.1 అంగీకరించింది.నిందితుడు తనను 20 రోజులపాటు గదిలో నిర్బంధించలేదనికూడా పి.డబ్ల్యూ.1 అంగీకరించింది .

11. 10-2-2014 తేదీ మొదలుకొని బాలిక తొర్రూరు బస్ స్టాండునుంచి తనను తీసుకువెళ్ళాల్సిందిగా తండ్రికి మొబైల్లో ఫోన్ చేసి బాలిక చెప్పినంతవరకు సంభవించిన

సంఘటనలు గనక పరిశీలించి నట్లయితే పి.డబ్ల్యూ.1 తన ఇష్టానుసారంగానే ఎలాంటి బలవంతం లేకుండా అప్పీలుదారుని అనుసరించిందనడంలో  ఎలాంటి సంశయాంశం లేదు.ఎదురుపరీక్ష (క్రాస్ ఎగ్జామినేషన్ ) లోని వి షయాలను పరిశీలించినట్లయితే ఏ సమయంలో నయేతేనేమీ, మోటోరుసైకిలుపై వెళ్ళే సమయంలోగానీ, లేదా  బస్సులో వెళ్ళేటపుడుగాని, లేదా ముందు  చెప్పిన  విధంగా  వివాహం చేసుకున్న  దేవా లయంలోగాని ఆ మీదట వాళ్ళు అద్దె ఇంట్లో ఉన్నపుడుగాని అప్పీలుదారు పి.డబ్ల్యూ.1 పైన ఎలాంటి  బలవంతపు చర్యకు పాల్పడలేదని సురక్షితంగా ఊహించొచ్చు.

వాస్తవంలో,  పి.డబ్ల్యూ.1  అంగీకరించిన  అంశాలన్నింటిని  మొత్తంగా  గనక చూసినట్లయితే, వారిద్దరు కలిసి గడిపిన ఆ 20 రోజులలో  తన సమ్మతితోనే ఆమె నిందితుదిని అనుసరించినట్లుగా మాత్రమే తార్కిక నిర్ధారణకు రావచ్చు.

12.    విద్యావంతుడైన సహాయ పబ్లిక్ ప్రాసెక్యూటర్  వాదనలు వినిపిస్తూ  పి.డబ్ల్యూ.1 సమ్మతించిన పక్షం అయినప్పటికి, ఆమెకు 18 సంవత్సరాల కంటే తక్కువ వయసు వున్నందున ఆమె తెలిపిన సమ్మతికి ఎటువంటి ప్రాముఖ్యత ఉండదని మరియు నిబంధనల ప్రకారం విధించిన శిక్షకు నిందితుడు బాధ్యత వహించాల్సి వుంటుందని నివేదించారు.

13.    ఎగ్జిబిట్స్ పి.3 మరియు పి.4 ల వైపు దృష్టిని ఆకర్షించిన విద్యావంతుడైన

అప్పీలుదారు తరపు న్యాయవాది వాదనలను వినిపిస్తూ, 2-3-2014 తేదీన పి.డబ్ల్యూ.1ను గుర్తించిన తర్వాత ఎగ్జిబిట్ పి.3 పోలీసులకు అందించబడిందని మరియు పి.డబ్ల్యూ.4 సాక్ష్యం ప్రకారం సదరు సర్టిఫికేట్ 3-3-2014 తేదీన ఇవ్వబడిన కారణంగ మొదటగా అవి కృత్రిమ కల్పనతో కూడుకున్నదని వాదించారు.

రెండవది, ఎగ్జిబిట్స్, పి.3 మరియు పి.4 పోలీసులకు అందించబడ్డాయని, మరియు అసలు అడ్మిషన్ రిజిస్టర్ న్యాయస్థానం ముందు సమర్పించని కారణంగా వాటికి ఎటువంటి విశ్వనీయత ఈయనవసరంలేదు.ఇదేగాక, ఎగ్జిబిట్ పి.4 ను గనక సూక్ష్మంగా పరిశీలించినట్లయితే, పి.డబ్ల్యూ.1 పేరు 1485 సీరియల్ నెంబర్ వద్ద నమోదైవుంటే అప్పీలుదారు పేరు 1484 సీ రియల్ నెంబర్ వద్ద నమోదైవుంది. ఇది నమ్మశక్యంగా లేదు మరియు నిందితుని మరియు పి.డబ్ల్యూ.1 పేర్లు ఒకదానితర్వాత ఒకటిగా ఎలా నమోదయాయన్నదానిమీద వివరణ లేదు.

14. ఈ అంశంపై ఎదురు పరీక్ష (క్రాస్ ఎగ్జామినేషన్) లేనప్పటికీ, ఎగ్జిబిట్ పి.4లోని 1484 మరియు 1485 సేరియల్ నెంబర్ల దగ్గర నమోదు కబడిన ఎంట్రీలను నిశితంగా పరిశీలించినపుడు విచారణ సమయంలో అసలు రిజిస్టర్ సమర్పించని నేపథ్యంలో అసలు పత్రం సరైనదేన అన్న అనుమానం కలుగుతుంది.రిజిస్టర్ నిర్వహించబడే విధానం పిడబ్ల్యు4 వివరించలేదు.ఇంకా, 1484వ సీరియల్ నెంబర్ దగ్గరున్న ఎంట్రీలను గనక

చూసినట్లయితే అప్పీలుదారు 12-7-2007 తేదీన (2006గా సరిదిద్దబడింది) చేరినట్లు తెలుస్తోంది. మరియు సీరియల్ నెంబర్ 1484కు టిసి జారీ అయిన తేదీ 15-6-2009 అయితే సీరియల్ నెంబర్ 1485కు తేదీ 18-6-2012.

15. ఏగ్జిబిట్ పి. 4 లో కనుగొనబడిన అంతరాల నేపథ్యంలో మరియు తండ్రి (పి. డబ్ల్యు. 2) పుట్టిన తేదీ చెప్పడంగాని లేదా ఆసుపత్రి వర్గాలు గాని లేదా సంబంధిత అధికారులుగానీ పుట్టిన సమయంలో జారీ చేసిన ధృవీకరణవంటి ఏ పత్రాన్ని కూడా ప్రాసిక్యూషన్ సమర్పించ లేదు.సంఘటన జరిగిననాటికి ప్రాసెక్యూషన్ తెలిపినట్లుగా పి.డబ్ల్యూ.1 వయసు 16 సంవత్సరాల 8 మాసాలు సరైనదిగా నిర్ధారించడానికి ఎగ్జిబిట్స్ పి.3 మరియు పి.4 పై ఆధారపడటం సురక్షిత మనిపించుకోదు.

16. శాస్త్రీయమైన వివాహంపై తనకు నమ్మకం కలిగించడానికి అప్పీలుదారు వివాహానికి సంబధించి మోసపూరిత ప్రక్రియ అనుసరించాడన్నది పి.డబ్ల్యూ.1 అభియోగం కాదు.శాస్త్రీయంగా వివాహం చేసుకోలేదని తెలిసికూడ వివాహ వేడుక నిర్వహించాలన్న నెపంతో ఏ విధమైన నిజయతీలే ని లేదా మోసపూరిత ఉద్దేశంతో అప్పీలుదారు పి.డబ్ల్యూ.1ను వివాహం చేసుకున్నట్లుగా ఎటువంటి ఆరోపణ లేనందున సెక్షన్ 496 కింద మోపబడిన అభియోగం నిష్ఫలమైనట్లే.

17. ఈ కేసులో తెలిపిన ప్రత్యేక వాస్తవాల దృష్ట్యా మరియు పి.డబ్ల్యూ.1 చేసిన

ఒప్పుకోలు ప్రకటనలు ఇంకా పి.డబ్ల్యూ.1 వయసును నిర్ధారించడానికి సమాధానపరిచి ఎలాంటి సాక్ష్యం లేనందున, ట్రయల్ కోర్టు తీర్పును పక్కన పెట్టాల్సిన అవసరముంది.

18. తదనుసారం, అప్పీలుదారు భారతీయ శిక్షాస్మృతి సెక్షన్లు 366, 506, 496, 376(2) (ఎన్) మరియు పోక్సో చట్టం సెక్షన్ 5(1) రెడ్ విత్ సెక్షన్ 6 కింద నేరాలకు నిర్దోషిగా నిర్ధారించడమైనది.

ఫలితంగా అన్నీ అభియోగాలలోనూ అప్పీలుదారును నిర్దోషిగా ప్రకటించినందున, అప్పీలుదారును తక్షణమే విడుదల చేయాల్సిందిగా ఆదేశించడమైనది.

పర్యవసానంగా, వివిధ పిటిషన్లు ఏమైనా మిగిలివుంటే, వాటిని ముగించడమైనది.

**గౌరవ న్యాయమూర్తి శ్రీ. కె. సురేందర్**

తేదీః 26.04.2022

**గౌరవ న్యాయమూర్తి శ్రీ.కె.సురేందర్**

క్రిమినల్ అప్పీల్ నెం. 140/2022

తేదీః 26.04.2022